సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

టాస్క్‌ఫోర్స్ టీంలు ముమ్మర తనిఖీలు చేపట్టాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జూన్ 19 : నకిలీ విత్తనాల బెడదను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ టీంలు జిల్లాలో తనిఖీలు ముమ్మ రం చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నా రు. బుధవారం తన ఛాంబ ర్‌లో వ్యవసాయ, ఉద్యాన, విద్య, ఎస్పీ అభివృద్ధి, ఎస్సీ కార్పొరేషన్, గిరిజన సంక్షేమ, పంచాయతీరాజ్, మహిళా సంక్షే మ శాఖల అధికారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ జిల్లాలో సుమారు 2,43,240 ఎకరాల్లో వరి, పత్తి, మిరప, తదితర పం టలను రైతులు సాగుచేస్తున్నారని తెలిపా రు. ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని, విత్తనాల ఎంపికలో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. జిల్లా లో 45 వ్యవసాయ క్లస్టర్లు, 45 రైతు వేదికలు ఉన్నాయని, 31 వేల ఎకరాల్లో ఉ ద్యానవన పంటలు, 10 మండలాల్లో ఆయిల్‌పాం పంటలు సాగుచేస్తున్నారని తెలిపారు. 265 ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, మరమ్మత్తు పను లు చేపట్టామని, 25 శాతం నిధులు ముం దస్తుగానే మంజూరు చేశామన్నారు. పాఠ శాలల్లో కొనసాగుతున్న పనులను పర్యవే క్షించాలని డీఈవోను కలెక్టర్ ఆదేశించా రు. పనులపై గురువారం సమీక్ష నిర్వహి స్తానని, సమగ్ర నివేదికలతో హాజరు కావాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవన శాఖ అధి కారి సంజీవరావు, ఎస్సీ అభివృద్ధి అధి కారి సునీత, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వర్‌రావు, డీఈవో రాంకు మార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాకతీయ వారసుడిని కలిసిన బీఆర్ఎస్ నాయకుడు


కాకతీయ వాసుడికి పుష్పగుచ్ఛం ఇస్తున్న హరీశ్‌రెడ్డి

కృష్ణకాలనీ, జూన్ 19 : కాకతీయ రాజుల వార సుడు బస్తర్ మహారాజు కమల్‌చంద్ర భంజ్‌దేవ్ ను బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు మాడ హరీశ్‌రెడ్డి బుధవారం మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. బీఆర్ఎస్ పాలనలో యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాయ సందర్శనకు రావాలని ఆయనను ఆహ్వానించినట్లు తెలిపారు. సమయం చూసుకోని వస్తానని సానుకూలంగా స్పందించారని హరీశ్‌రెడ్డి చెప్పారు.

అంగన్‌వాడీలో నాణ్యమైన విద్య అందించాలి

వెంకటాపురం (నూగూరు), జూన్ 19 : అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన విద్య అందించాలని డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా టీచర్లకు సూచించారు. మండల కేంద్రంలో సీడీపీవో శిరీష అధ్యక్షతన అంగన్‌వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై మూడు రోజుల కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా డీడబ్ల్యూవో హాజరై టీచర్లకు పుస్తకాలు పంపిణీ చేశారు. ట్రైం టేబుల్ ప్రకారం తరగతులను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ కమురున్నీసాబేగం, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, జూన్ 19: జిల్లాలోని 12 వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సమీపంలోని వసతి గృహ సంక్షేమాధికారిని సంప్రదించి ప్రవేశాలు పొందవచ్చన్నారు. భూపాలపల్లి పట్టణంలోని జంగేడు బాలుర వసతి గృహంలో 3 సీట్లు, గణపురం బాలుర వసతి గృహంలో 60, చిట్యాల బాలుర వసతి గృహంలో 66, మొగుళ్లపల్లి బాలుర వసతి గృహంలో 6, మహదేవపూర్ బాలుర వసతి గృహంలో 47, చిట్యాల బాలికల వసతిలో 72, జూకల్ బాలికల వసతిలో 64, రేగొండ బాలికల వసతిలో 67, కాటారం బాలికల వసతిలో 43, గంగారం బాలికల వసతిలో 68, మహదేవపూర్ బాలికల వసతి గృహంలో 47, మొగుళ్లపల్లి బాలికల వసతి గృహంలో 46 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

WANTED
jobs Apply Now!
★ Urgent Requirement for Corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali: 12th & Best Talking Skills. Vacancies-30, Sal+Incentives etc., Job Location: HNK. Cont: 9032744373.
NTW-7701

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
I, HANIF PANTHULU (New Name) S/o HASSAN SHAIK Previously called SHAIK HANIF PASHA (Old Name) and R/o H.No. 31-3-2108/2, TNGO's Colony, Phase-II, 100ft Road, Beside Ganapathy Committe Hall, Waddepally, Hanumakonda Dist.-506370, T.S., India Solemnly declare.

డాక్యుమెంట్స్ పోయినవి
★ఎం. వినోద్‌కుమార్ ఇ.నెం. 11-6-13 క్రిస్టియన్స్ కాలనీ, వరంగల్. ఇ.నెం. 6-63/1, గల ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 20889/2006, సర్వేనెం. 378, 380, 384 గ్రా॥ నాగారం, మం॥ కీసర, జి॥ మేడ్చల్ గల డాక్యుమెంట్స్ తేది. 11-6-2024 రోజున ఆటోలో రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి వెళుతుండగా మార్గమధ్యలో ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. దొరికిన వారు తీసుకొచ్చినచో తగిన పారితోషికం ఇవ్వబడును. సంప్రదించగలరు. సెల్ నెం. 7993284303.
NTW-000

EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM.
*4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అభివృద్ధిలో ములుగును ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందించాలి
- పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మత్తులు పూర్తి చేయాలి
- మంత్రి ధనసరి అనసూయ

వెంకటాపూర్, జూన్ 19 : ములుగు జిల్లాను అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని, ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం మండల కేం ద్రంలో నాబార్డ్ నిధులు రూ.49.53 లక్ష లతో నిర్మిస్తున్న మిషన్ భగీరథ అంతర్గత తాగునీటి పైప్ లైన్ నిర్మాణాన్ని కలెక్టర్ టీఎస్ దివాకర, అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పైప్‌లైన్లు లీకేజీ అవడం ద్వారా వర్షాకాలంలో తాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్యాలపాలయ్యే అవకాశం ఉందన్నారు. అధికారులు అప్రమత్తమై పైప్‌లైన్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. గ్రామంలో కొత్తగా నిర్మించిన ఇండ్లకు నల్లా కనెక్షన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రూ.49.53 లక్షలతో కొత్తగా పైప్‌లైన్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ దివాకర మాట్లాడుతూ కొత్త పైప్‌లైన్ ఏర్పాటుతో 12 వార్డులో 450 ఇండ్లకు మంచినీరు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేశ్, డీఈ అజహర్ సయ్యద్, ఎంపీపీ బుర్ర రజిత, ఎంపీటీసీలు పోశాల అనితా వీరమల్లు, జంగిలి శ్రీలత, తహసీల్దార్ సదానందం, అధికారులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర

తల్లిదండ్రులకు పిల్లలు భారం కావొద్దు

ములుగురూరల్ : తల్లిదండ్రులకు ఎదిగిన బిడ్డలు భారం కాకుండా ఉద్యోగాలు సాధించి ఆర్థిక భరోసాను కల్పించాలని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం ఇంచర్ల గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జాబ్‌మేళాలో మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ శబరీష్‌తో కలిసి పాల్గొన్నారు. 52 ప్రైవేట్ కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొని జిల్లాకు చెందిన 700మంది యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించారు. మంత్రి సీతక్క ఉద్యోగం పొందిన వారికి కంపెనీ ప్రతినిధులతో కలిసి నియామక పత్రాలను అందజేశారు.

సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలించాలి

సమాజంలోని సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలించేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం ప్రభుత్వ దవాఖానలో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ సికిల్ సెల్ వ్యాధి రాకుండా చూసుకోవాలని అన్నారు. వైద్య సిబ్బంది వ్యాధి గ్రమస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి చికిత్స విధానాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కలెక్టర్ దివాకర మాట్లాడుతూ యుక్తవయస్సు అమ్మాయిలలో ఎక్కువగా సికిల్ సెల్ వ్యాధి వస్తుందని, జిల్లాలో 2,300 మందికి పరీక్షలు నిర్వహించగా 20 మందికి మాత్రమే వ్యాధి సోకిందని అన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో అప్పయ్య, ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, అదనపు కలెక్టర్ శ్రీజ, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్‌నాయక్, వైద్య సిబ్బంది, డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, డీఎస్పీ రవీందర్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో సింగరేణి కార్మికుడు మృతి

కృష్ణకాలనీ: జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీకి చెందిన సింగరేణి కార్మికుడు మూడు కృష్ణ (50) అనుమానాస్పదస్థితిలో మృతిచెందాడు. సీఐ నరేశ్ కుమార్ కథనం ప్రకారం.. కృష్ణకాలనీలో ని వాసముంటూ కేటీకే ఓసీ-3లో విధులు నిర్వర్తిస్తున్న అతను కాలనీ పక్కనే అడవిలో చనిపోయి ఉన్నాడు. కృష్ణ కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భూపాలపల్లి జిల్లాలో మోస్తరు వర్షపాతం

భూపాలపల్లి రూరల్, జూన్ 19: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బుధవారం ఉదయం 8.30 గంటల వరకు 7.5 మిల్లీ మీటర్ల సగటు వర్షాపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మహాదేవ్‌పూర్ మండలంలో 15.2 మిల్లీ మీటర్లు, పలిమెల 2.6 మి.మీ, మహాముత్తారం 3.8 మి.మీ, కాటారం 9 మి.మీ, టేకుమట్ల 10.8 మి.మీ, మొగుళ్లపల్లి 21.2 మి.మీ, చిట్యాల 4.4 మి.మీ, రేగొండ 3.2 మి.మీ, గణపురం 2 మి.మీ, మల్హార్‌రావు 7.2 మి.మీ, భూపాలపల్లి మండలంలో 3.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వారు వివరించారు. రానున్న రెండు రోజుల్లో జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

డబుల్ రోడ్డు పనుల పరిశీలన..

మల్హార్, జూన్ 19 : మండలంలోని రుద్రారం గ్రామంలో చేపడుతున్న డబుల్ రోడ్డు పనులను ఆర్‌అండ్‌బీ డీఈ రమేశ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.20 కోట్లతో బస్వాపూర్ నుంచి రుద్రారం వరకు 6 కిలోమీటర్ల వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

గణపసముద్రం మత్స్యశాఖ ఎన్నికలు పూర్తి

గణపురం, జూన్ 19: మండల కేంద్రంలోని కాకతీయుల గణపసముద్రం సొసైటీ పాలకవర్గం ఎన్నికలు బుధవారం ముగిశాయి. మొత్తం 778 మంది ఓటర్ల 644 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. సొసైటీలో మొత్తం తొమ్మిది మంది డైరెక్టర్లకు 12 మంది పోటీలో నిలిచారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికల ప్రక్రియ జరిగింది. అనంతరం 3 గంటలకు అధికారులు కౌంటింగ్ ప్రక్రియను చేపట్టారు. గెలిచిన 9 మంది డైరెక్టర్లలో ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకోనున్నారు. రాత్రి వరకు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగనుంది. ఎస్సై మచ్చ సాంబమూర్తి, చిట్యాల ఎస్సై శ్రావణ్, పోలీస్ సిబ్బంది భద్రతా చర్యలు చేపట్టారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

కాటారం, జూన్ 19 : వానాకాలంలో వరదలతో వచ్చే సమస్యలు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎంపీపీ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వానాకాలం నేపథ్యంలో తీసుకునే చర్యలు, చేపట్టాల్సిన జాగ్రత్తలపై జీపీ ప్రత్యేక అధికారులు, ఇతర శాఖల అధికారులతో ఎంపీపీ, ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ నాగరాజు సమీక్షించారు. గతంలో దెబ్బతిన్న రోడ్లు, చెరువుల మరమ్మతులను వేగవంతం చేయాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీవో ఉపేంద్రయ్య, డాక్టర్ సుమన్, ట్రాన్స్‌కో ఏఈ మేఘనాథ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖ, ఏపీవో వెంకన్న, డీటీ రాంమోహన్, మిషన్ భగీరథ ఏఈ కల్యాణ్, వెటర్నరీ వైద్యుడు అభిషేక్, కార్యదర్శులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపురం (నూగూరు) జూన్ 19 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎదిర డాక్టర్ భవ్యశ్రీ సూచించారు. బుధవారం మండల పరిధిలోని సీతారాంపురంలో వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబ్బంది కాలినడకన సుమారు మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణించి గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. అనంతరం సీజనల్ వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించారు.

వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి

డీఆర్డీఏ పీడీ నరేశ్

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ నరేశ్

గణపురం, జూన్ 19: మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదలతో నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని డీఆర్డీఏ పీడీ నరేశ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వర్షాలు, వరదలు సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురవడంతో వరదల వల్ల నష్టంవాటిల్లిందని తెలిపారు. గ్రామ, మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉంటూ మండలంలో మూడేళ్లుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తయారు చేసి చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలన్నారు. గ్రామ స్థాయిలో మొబైల్ టీమ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. చెరువులు, కుంటల పటిష్టతపై 15 రోజుల్లోగా నివేదిక అందించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీవో భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంత్, వైద్యాధికారులు స్వాతి, అనూష, పంచాయతీ కార్యదర్శులు హరిచంద్రారెడ్డి, ఉమ్మల్ల విజేందర్, హేమంత్, నవీన్, రాకేశ్, సాయిని రమేశ్, గౌతమి, నాగమణి, ప్రత్యేకాధికారులు ఊరుగొండ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

టేకుమట్ల/భూపాలపల్లి రూరల్/గణపురం, జూన్ 19 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం నిర్వహించారు. గణపురం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో, మంజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు చోటే మియా, తాజా మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువన సుందర్, నాయకులు పాల్గొన్నారు. టేకుమట్ల మండలకేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, యూత్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, బండి రవీందర్, మాదం కొమురయ్య, కొయ్యల చిరంజీవి, స్వామిరావు, సంపత్‌రావు, సరోత్తం రెడ్డి, కుమార్,మహేష్, క్రాంతి, యశ్వంత్,అనిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్ : ఎమ్మెల్యే జీఎస్ఆర్‌కు కేక్ తినిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సికిల్‌సెల్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

గోవిందరావుపేట /మంగపేట/వెంకటాపూర్,/గణపురం/ రేగొండ/ ఏటూరునాగారం: అవగాహనతోనే సికిల్‌సెల్ వ్యాధిని నిర్మూ లించవచ్చని రేగొండ మండల ప్రత్యేకాధికారి సామేల్, వైద్యా అధికారి హిమాబిందు, గణపురం మండలం చెల్పూరు వైద్యాధికారి స్వాతి, ములుగు జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, వైద్యాధికారి సుమలత అన్నారు. బుధవారం రేగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, అలాగే ఎంజేపీ పాఠశాలలో నులి పురుగులపై, చెల్పూరు ఉన్నత పాఠశాల, ఏటూరునాగారం మండలం ఆకులవారి గణపురం ఆశ్రమ పాఠశాలలో సికిల్ సెల్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో పీహెచ్ ఏన్ కృష్ణవేణి, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ పరమేశ్వర్, ఏఎన్ఎం అనసూర్య, రేగొండ ఎంపీపీ పున్నం లక్ష్మి, తహసీల్దార్ సత్యనారాయణస్వామి పాల్గొన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని స్థానిక పాఠశాలలోని విద్యార్థులకు సికిల్ సెల్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీకాంత్, సీహెచ్‌వో సదానందం, ఏఎన్ఎం సూర్యకాంతమ్మ, ఎల్‌టీ కృష్ణ, ఉపాధ్యాయులు బాబురావు, రాజయ్య పాల్గొన్నారు. అలాగే మంగపేటలో సికిల్‌సెల్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని దోమెడ, చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యులు నిఖిల్, యమున సూచించారు. మల్లూరు జడ్పీహెచ్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదే విధంగా దోమెడలో వైద్య బృందం ర్యాలీ తీశారు. గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సికిల్ సెల్ వ్యాధి నిర్మూలనపై విద్యార్థులు అవగాహన ర్యాలీ తీశారు. హెచ్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరీక్షలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

అవగాహనతో సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలించవచ్చు

భూపాలపల్లి రూరల్, జూన్ 19 : సరైన అవగాహనతోనే సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలించవచ్చని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం భూ పాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్యశాఖ అధ్వర్యంలో సికిల్ సెల్ అనీమియా (రక్త హీనత) నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించగాఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గ్రామాలు, మున్సిపాలిటీలో జూన్ 19 నుంచి జూలై 3వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ కిట్‌తో చేసే పరీక్షలను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఆదివాసీలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

వెంకటాపురం (నూగూరు), జూన్ 19 : గోదావరి వరద ముంపుకు గురవుతున్న ఆదివాసీలకు ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించాలని ఆదివాసీ నవ నిర్మాన సేన (ఏఎన్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కొర్సా నర్సింహమూర్తి అన్నారు. బుధవారం తహసీల్ ఆవరణలో మండల ప్రత్యేకాధికారి స్వర్ణలత, తహసీల్దార్ వీరభద్రప్రసాద్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గోదావరి వరదలకు యాకన్నగూడెం గ్రామం ముంపునకు గురవుతున్నదని తెలిపారు. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతన్నారన్నారు. వివిధ సంఘాల ఆదివాసీ నాయకులు సాయి, మహేశ్ పాల్గొన్నారు.

రైతులు విత్తనాలు నాటుకోవచ్చు

మల్హార్, జూన్ 19 : విత్తనం మొలకెత్తే వర్షపాతం నమోదైనందున రైతులు పత్తి విత్తనాలు నాటుకోవచ్చని మహదేవపూర్ ఏడీఏ శ్రీనివాసరాజు అన్నారు. మండలంలోని అన్సాన్‌పల్లి, నాచారం గ్రామాల్లోని భూములను బుధవారం ఏడీఏ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిని అధిక సాంద్రత పద్ధతిలో విత్తుకోవడం వల్ల మొక్కల సంఖ్య పెరిగి అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. సాంకేతిక వ్యవసాయ అధికారి ముంజ మహేశ్, ఏఈవో మనీషా, రైతులు ఉన్నారు.

వాజేడులో వర్షం

వాజేడులో కురుస్తున్న వర్షం

వాజేడు, జూన్ 19 : మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి, బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఇన్ని రోజులు ఎండలతో ఇబ్బందులు పడిన ప్రజలకు వాతావరణం చల్లబడడంతో ఊపిరిపీల్చుకున్నారు. వరి విత్తనాలు చల్లిన రైతులు పొలం పనుల్లో బిజీగా గడుపుతున్నారు.

కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి : కలెక్టర్

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

ములుగురూరల్, జూన్ 19 : సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన చేపడుతున్న కలెక్టరేట్ నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి పరిశీలించారు. నిర్మాణ బ్లూ ప్రింట్‌ను పరిశీలించి, సంబంధిత అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల పురోగతి తమకు రోజు వారీగా ఫిర్యాదు చేయాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం చేయకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్‌అండ్‌బీ డీఈ వెంకటరమణ, ఏఈ రాకేశ్ ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన గట్టమ్మ పూజారులు

కలెక్టర్‌ను శాలువాతో సత్కరిస్తున్న గట్టమ్మ పూజారులు

ములుగురూరల్, జూన్ 19 : ములుగు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన టీఎస్ దివాకరను బుధవారం గట్టమ్